# టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్ లో

# భూ సమస్యలపై వర్క్ షాప్ నిర్వహణ..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..**

**9వ షెడ్యూల్ లో ఉన్న 16వ కాలం ను తీసివేయడం దుర్మార్గం...బక్కని..**





**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
రాష్ట్ర లోని అచ్చంపెట, వనపర్తి,నాగర్ కర్నూల్, కొల్లాపూర్, గద్వాల్, అలంపూర్,కల్వకుర్తి నియెజకవర్గ ల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు ఎన్టీఆర్ భవన్ లో భూ సమస్యలపై వర్క షాప్ ను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యురో సభ్యులు,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ,జే.సి.కుమారప్ప కమిటీ, సాయుధ పోరాటం 1973 సీలింగ్ యాక్ట్,2004 కోనేరు రంగా రావు కమిటీ,తదితర అంశాలను,వాటి అవశ్యకతను వివరించారు.సర్దార్ వల్లబాయి పటేల్ హైదారాబాద్ ను భారతదేశంలో విలీనం చేసిన తర్వాత హైదరాబాద్ సంస్థానంలో భుముల వివరాలకు ప్రధాన అధారం సేత్వార్ అని అన్నారు. 38ఈ రక్షిత కౌలుదారు వ్యవస్థ క్రమబద్దీకరణ అవడంతో 1951 అక్టోబర్ 21న సాయుధ పోరాటం విరమించడం జరిగింది.

తెలంగాణలో 1938 ప్రాంతంలో భూములకు పన్నులు కట్టలేకపోవడం వల్ల ఆ భూములన్నీ భూ స్వాముల చేతులలోకి వెళ్లిపోయాయి అని అన్నారు.భూములు లేక పేదలు,బడుగు బలహీన వర్గాలు పటేల్ పట్వారీ వ్యవస్థకు వెట్టి చాకిరీ చేయాల్సి వచ్చింది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పటేల్,పట్వారీ వ్యవస్థని ఒక్క కలం పోటుతో రద్దు చేశారు.దీనితో బడుగు బలహీన వర్గాల వారు ఊపిరి పీల్చుకొని పండుగ చేసుకున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో గ్రామ సభలు పెట్టి భూ సమస్యలను పరిష్కరించారు. వన సంరక్షణ సమితుల ద్వారా అడవులను రక్షించారు. 2004 లో వేసిన కోనేరు రంగా రావు కమిటీ,2006 లో తన నివేదికను ఇచ్చింది. భూ చట్టాలన్నీ పేదల సంక్షేమం కొరకే తీసుకురావడం జరిగింది.

### 9వ షెడ్యూల్ లో ఉన్న "16వ కాలం" ను తీసివేయడం దుర్మార్గం..

బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో భూస్వాములకు కొమ్ముకాయడానికి 9వ షెడ్యూల్లోని కాలం నెంబర్ 16 ను తీసివేయడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. అసైన్డ్,వక్ఫ్,దేవాలయ భూమలు,వంటి ప్రభుత్వ భూములను కాపాడటానికే నేడు22ఎ ను తీసుకువచ్చారు. చెరువులు,కుంటలు,ప్రభుత్వ భూములు,భూదాన భూములు, కబ్జాలకు గురై పోయి ఉన్నాయి. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రవేటు భూములను 22ఎ జాబితా నుంచి తీసివేయాల్సిన అవసరం ఉంది. పేదలకు అవసరమైన గృహ నిర్మాణాల కొరకు అవసరం అయితే ప్రభుత్వమే భూములను సమీకరించాలి. భూ సమస్యలపై ప్రభుత్వం సరైన విధంగా స్పందించకపోతే రాష్ట్రంలోని 119 నియెజకవర్గాలు,17 పార్లమెంట్ ల పరిధిలలోని పార్టీ నాయకులతో కూర్చోని చర్చించి అవసరం అయితే న్యాయస్థానాలను అశ్రయిద్దామని తెలిపారు. భవిష్యత్ తో బడుగు బలహిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అవసరాన్ని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బంటు వెంకటేశ్వర్లు,శ్రీపతి సతీష్,పోలంపల్లి అశోక్,మెదక్ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ ఇల్లందు రమేష్,రాములు యాదవ్,పి.చంద్రశేఖర్, సుదాకర్ నాయుడు,రాజాశేఖర్ రావు,డి.యాదయ్య,రవి యాదవ్,యాదగిరి,వెంకట స్వామి తదితరులు పాల్గోన్నారు.